


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 18 మార్చి 2024




## ధర్మానిదే విజయం... పొత్తుదే గెలుపు... కూటమిదే పీఠం



* నేను దేవదత్తం పూరించాను... శ్రీ మోడీ పాంచజన్యం పూరిస్తారు
* ఎన్నికల కురుక్షేత్రంలో కూటమిదే విజయం
* ముఖ్యమంత్రి జగన్ ఒక సారా వ్యాపారి
* డబ్బు మదంతో అడ్డుఅదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారు
* చిటికెన వేలంత ఈ రావణుడిని దించడం మనకో లెక్కా...?
* ప్రజాగళం బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'బంగారంతో కట్టిన లంక... వజ్ర వైఢూర్యాలతో నిర్మించినపుష్పకవిమానం...ధీరులు,శూరులు,మందీమార్భలంతో రెచ్చిపోయిన రావణాసురుడ్ని నారవస్త్రాలు ధరించిన శ్రీరాముడు నేల మీద నిలబడి బాణంతో సంహరించాడు. డబ్బు మదంతో అడ్డు అదుపు లేకుండా ప్రవర్తిస్తూ... రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన ఈ చిటికెన వేలంత రావణాసురుడిని గద్దె దించడం ఒక లెక్కా?' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఎన్నికల కురుక్షేత్రానికి రంగం సిద్ధమైందని, అర్జునుడి స్థానంలో నేను నా దేవదత్తాన్ని తాడేపల్లిగూడెంలో పూరించానని, శ్రీ కృష్ణుడి స్థానంలో అయోధ్యలో రాముడ్ని ప్రతిష్ఠించిన ప్రధాని శ్రీ మోదీ గారు పాంచజన్యం పూరిస్తారని అన్నారు. ఈ ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మానిదే విజయం... పొత్తుదే గెలుపు... కూటమిదే పీఠం అని చెప్పారు. ఆదివారం ప్రజాగళం పేరిట జనసేన– తెలుగుదేశం– బీజేపీ మూడు పార్టీలు ఉమ్మడిగా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భారీ బహిరంగ సభ నిర్వహించాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడు గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, మూడు పార్టీల నేతలూ పాల్గొన్నారు. ఈ వేదిక నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "పితృదేవతల ముక్తి కోసం వారి వారసులు హిమాలయ పర్వత శ్రేణుల్లోని గంగోత్రి నుంచి మొదలయ్యే గంగానది ధార కోసం ఎలా ఎదురు చూస్తున్నారో... అలా శ్రీ నరేంద్ర మోదీ గారి రాక కోసం అభివృద్ధి లేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్ర ప్రజానీకం, దాష్టీకం తోటి, దోపిడీ తోటి నలిగిపోతున్న ఆంధ్ర ప్రజానీకం, అవినీతి, ప్రజాస్వామిక విధానాలతో నలిగిపోతున్న ఆంధ్ర ప్రజానీకం ఎదురు చూస్తోంది. హిమాలయాల నుంచి గంగమ్మ తల్లి భూమి మీదకు వచ్చి ఎలా సేద దీర్చిందో మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి రాక, ఈ ఎన్డీయే మరోసారి కలయిక 5 కోట్ల మంది ఆంధ్రులకు అలా ఆనందాన్ని ఇచ్చింది. దేశ ప్రజల ఆశీస్సులతో ప్రధాని మోడీ గారు హ్యాట్రిక్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా పొత్తు మొదలైంది. ఆ శ్రీనివాసుడి ఆశీస్సులతో ఘన విజయం సాధించాం. ఇప్పుడు 2024లో దుర్గమ్మ సాక్షిగా మళ్లీ పొత్తు వికసించింది. అంతకు మించి విజయం సాధించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని స్థాపిస్తాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి దేదీప్యమానంగా వెలిగిపోవాలని, దానికి నేను అండగా ఉన్నానని మోదీ గారు ఇక్కడికి వచ్చారు. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు నేను అండగా ఉన్నానని వచ్చిన మోదీ గారికి ఘనస్వాగతం పలుకుదాం.


* డ్రగ్స్ రాజధానిగా మారిపోయింది

అవినీతి, నల్లధనాన్ని తగ్గించడానికి మోడీ గారు దేశాన్ని డిజిటల్ పేమెంట్స్ వైపు తీసుకెళ్తుంటే... రాష్ట్రంలో జగన్ మాత్రం నల్లధనాన్ని పెంచి పోషిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద ఓన్లీ క్యాష్ నో డిజిటల్ పేమెంట్స్ అంటూ బోర్డులు పెడుతున్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి సారా వ్యాపారిలా మారిపోయాడు. ఐదేళ్లలో రూ.1,13,580 కోట్ల అమ్మకాలు జరిపి... రూ. 84,050 కోట్లు మాత్రమే అమ్మకాలు జరిగినట్లు చూపిస్తున్నారు. కేంద్రానికి కట్టాల్సిన రూ. 10వేల కోట్ల ట్యాక్స్ ను ఎగ్గొట్టారు. జేపీ వెంచర్స్ పేరుతో జగన్ బినామీలు ఇసుకను కొల్లగొట్టారు. దాదాపు రూ. 40 వేల కోట్లు దోచుకుంటున్నారు. ప్రశ్నించిన వారిని బెదిరించారు. ఇసుక దోపిడీపై వార్తలు రాసిన చిత్తూరు జిల్లా విలేకరిని హత్య చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో దాదాపు 30,196 మంది ఆడబిడ్డలు అదృశ్యమయ్యారు. హోంశాఖ సహాయమంత్రి శ్రీ అజయ్ కుమార్ మిశ్రా గారే పార్లమెంట్ సాక్షిగా చెప్పారు. 18 ఏళ్లలోపు ఉన్న వాళ్లు 7,918 మంది, 18 ఏళ్లు దాటిన వాళ్లు 22,278 మంది అదృశ్యమైనట్లు వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటికీ స్పందన లేదు. ఒకవైపు ఆత్మనిర్బర భారత్ అని దేశం అభివృద్ధి చెందుతుంటే పరిశ్రమలను, పారిశ్రామికవేత్తలను తీసుకొస్తుంటే.. మన రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయి. అమర్ రాజా, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్ ఎలక్ట్రిక్ యూనిట్ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి నెగిటివ్ గ్రోత్ లోకి వెళ్లిపోయింది.

* పొత్తు గెలవాలి... వైసీపీ పోవాలి

డబ్బు మదంతో జగన్ అడ్డుఅదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై దాడులకు తెగబడుతున్నారు. అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారు. బీజేపీ కార్యకర్తల పొట్టల్లో కత్తులు దింపుతున్నారు. సొంత బాబాయ్ వైఎస్ వివేకానందారెడ్డిని మర్డర్ చేసిన ప్రభుత్వం ఇది. అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని అరెస్టు చేసిన ప్రభుత్వం ఇది. విశాఖలో జనవాణి కార్యక్రమం చేయకుండా నన్ను అడ్డుకున్నారు. ఈ ప్రభుత్వం పోవాలి. ఉమ్మడి ప్రభుత్వం రావాలి" అన్నారు.

## రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కీర్తనతో జె.ఎస్.పి గ్లోబల్ టీం జూమ్ సమావేశం



శతఘ్నిన్యూస్:జె.ఎస్.పిగ్లోబల్ టీం–ప్రపంచఎన్నారైకలయికఆదివారంజనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కీర్తనతో ఆదివారం జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. జె.ఎస్.పి గ్లోబల్ టీం–ప్రపంచ ఎన్నారై కలయిక వ్యవస్థాపకులు సురేష్ వరికూటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల నుండి ఎన్నారై జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది. దాదాపు రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో మే నెలలో జరగనున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. న్యూట్రల్ ఓటర్లను ఏ విధంగా జనసేన–టిడిపి–బిజెపి కూటమికి ఓటు వేసే విధంగా ఎలా ప్రభావితం చేయాలి అనే అంశాలపై చర్చించడం జరిగింది. ఎన్నారైలు ఈ ఎన్నికలలో ఏవిధమైన సహకారమందించాలి, ఎలా పనిచేయాలి అనే విషయాలపై శ్రీమతి కీర్తన తమ అమూల్యమైన సలహాలను ఇవ్వడం జరిగింది. పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నా సేన కోసం నా వంతుకు పార్టీ అకౌంటుకి డైరెక్టుగా పంపించాలని శ్రీమతి కీర్తన తెలిపారు. పార్టీ గుర్తు గాజు గ్లాసును మరియు పార్టీ అభ్యర్థులను ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళే విధంగా డిజిటల్ క్యాంపెయినింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపి జె.ఎస్.పి గ్లోబల్ టీం నుండి మరింత మంది అధికార ప్రతినిధులను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇదేసమయంలో జనముద్ర మరియు జనసహస్ర టీం లు జనసేన్ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్ళేవిధంగా చేస్తున్న కార్యాచరణ గురించి తెలిపారు. అనంతరం లీగల్ టీం నుండి ఎన్నారై జనసెన నాయకులకు మరియు జనసైనికులకు సహకారమందించాలని కోరడం జరిగింది. జనసెన మేనిఫెస్టో విడుదల చేసిన తర్వాత వాటిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళేవిధంగా పాంప్లెట్ల రూపంలో తీసుకెళ్ళాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత గురించి తెలిపి ఈసారి జనసేన–టిడిపి–బిజెపి కూటమి గెలుస్తుందని తెలిపారు.

శతఘ్ని న్యూస్
SRI TV
జనగళమే మా గళం
సోమవారం, 18 మార్చి 2024






# ప్రజా గళం... రాష్ట్ర పునర్నిర్మాణ భరోసా సభ

* దేశం దూసుకుపోతోంది.. రాష్ట్రం సమస్యల్లో ఉంది
* గత ఎన్డీఏ పాలనలో నవ్యాంధ్ర సాధన దిశగా అడుగులు వేశాం
* మూడు ముక్కలాటతో జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు
* లాండ్, శాండ్, మైన్, వైన్ లతో వేల కోట్లు దోచేశారు
* ఓటేసిన ప్రజల్ని పన్నులతో కాటేసిన వ్యక్తి జగన్
* మూడు పార్టీల అజెండా సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ
* రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి
* ప్రజాగళం సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: ప్రజాగళం సభ రాష్ట్ర పునర్నిర్మాణ భరోసా సభ.. ప్రజల ఆశలు ఆకాంక్షలు సాకారం చేసే సభ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం, అహంకారం, అవినీతితో కూడిన పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి. అలాంటి పరిస్థితుల్లో ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించేందుకే మూడు పార్టీలు ఏకమైనట్టు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. మూడు పార్టీల జెండాలు వేరయినా మా అజెండా ఒక్కటే.. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ మా లక్ష్యమని తెలిపారు. మన ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. మన బిడ్డలు వెలగాలి. వారి జీవితాలు బాగుపడాలి. అందుకే పొత్తు పెట్టుకున్నామన్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో మన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం, చిలకలూరిపేట సమీపంలో బొప్పూడి వద్ద జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడిగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ... “దేశాన్ని విశ్వ గురుగా మార్చే శక్తి ప్రధాన మంత్రి శ్రీ మోదీ గారు మీ అందరికీ అండగా ఉంటామని చెప్పడానికే ఈ సభకు వచ్చారు. రేపటి ఎన్నికల్లో మీరిచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్తుని నిర్దేశిస్తుంది. మీ జీవితాలు తీర్చిదిద్దే బాధ్యత మాది. మరోసారి మాకు అవకాశం ఇవ్వండి. శ్రీ మోదీ గారు ఒక వ్యక్తి కాదు. భారత దేశాన్ని విశ్వగురుగా మారుస్తున్న ఒక శక్తి. శ్రీ మోదీ గారు అంటే సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం. ప్రపంచం మెచ్చిన మేటి నాయకుడు శ్రీ మోదీ గారు. ప్రధాన మంత్రి అన్న యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథాకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి. సంక్షేమ పథకాలు అందిస్తూనే దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతి శక్తి, భారత్ మాలా వంటి అభివృద్ధి కార్యక్రమాలతో సంపద సృష్టించిన వ్యక్తి. డీ మోనిటైజేషన్, జీఎస్టీ వంటి సంస్కరణలతో దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన వ్యక్తి శ్రీ మోదీ గారు. ఆయన నినాదం సబ్ కా సాత్ సబ్ కా వికాస్. ఈ నినాదంతో దేశానికి ఒక నమ్మకాన్ని కలిగించిన వ్యక్తి. కోవిడ్ కాలంలో ప్రపంచంలో ఎవరూ చేయలేని విధంగా సమయస్ఫూర్తి ప్రదర్శించి మన ప్రాణాలు రక్షించిన వ్యక్తి. వంద దేశాలకి వ్యాక్సిన్ ఇచ్చి దేశ సమర్థతని చాటి చెప్పిన వ్యక్తి. 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థని పదేళ్లలో ఐదవ స్థానానికి తెచ్చారు. రాబోయే రోజుల్లో మూడో స్థానానికి వస్తాం. అమెరికా, చైనా లాంటి దేశాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థగా ఏర్పాటు చేసే సమర్థత ఉన్న నాయకుడు.

*** వికసిత్ భారత్ శ్రీ మోదీ కల.. వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ మన కల**

వికసిత్ భారత్ శ్రీ మోదీ గారి కల. వికసిత్ ఆంధ్రప్రదేశ్ మనందరి కల కావాలి. వికసిత్ భారత్ దిశగా దేశం దూసుకుపోతోంది. వచ్చే అవకాశాలు అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్ కూడా బాగుపడాలి. మన జీవితాలు బాగుపడాలి. పేదరికం లేని దేశం శ్రీ మోదీ గారి కల, ఆయన సంకల్పం. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడం మన సంకల్పం కావాలి. మనం ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలి. భారత దేశానికి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన వ్యక్తి శ్రీ మోదీ గారు. వికసిత్ భారత్ ద్వారా నంబర్ వన్ దేశంగా చేసే సత్తా మోదీ గారికే ఉందని తెలియచేస్తున్నా. భారతీయులను ప్రపంచంలో ఒక శక్తివంతమైన జాతిగా చేయడం ఆయన ఆశయం. ఇప్పటికే అది జరుగుతోంది. భవిష్యత్తులో జీరో పావర్టీ నేషన్ గా చేసే సత్తా కూడా ఆయనకు ఉంది.



*** చెల్లెళ్లే వైసీపీకి ఓటేయొద్దని చెబుతున్నారు**

దేశం దూసుకుపోతోంది. రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి. విభజన తర్వాత సవాళ్లు, సమస్యలు అధిగమించి నవ్యాంధ్ర సాధన కోసం ముందుకు వెళ్లాం. ఎన్డీఏలో భాగస్వామిగా కేంద్రం మద్దతులో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేశాం. పోలవరం కేంద్ర సహకారంతో 72 శాతం పూర్తి చేస్తే ఈ ప్రభుత్వం గోదావరిలో కలిపేసే పరిస్థితికి తెచ్చింది. ఒక్క ప్రాజెక్టు కాదు. అన్ని ప్రాజెక్టులు నష్టపోయాం. సహజ వనరులు దోచేశారు. లాండ్, శాండ్, మైన్, వైన్ అన్నింటిలో వేల కోట్లు దోపిడి చేశారు. జే బ్రాండ్ లిక్కర్ తో ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి అతని ఆదాయం పెంచుకున్న దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. ఓటేసిన ప్రజలను పన్నుల బాదుడుతో కాటేశాడు. పెట్టుబడులు తరిమేశాడు. ఐదేళ్లలో రోడ్లు లేవు. ప్రాజెక్టులు లేవు. పరిశ్రమలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. అభివృద్ధి అనేదే లేదు. ప్రజల జీవితాల్లో ఆనందం కూడా లేదు. అంతటా గంజాయి, అశాంతి, ఆందోళనలతో బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ చీకటి మయం చేశాడు. విధ్వంసమే విధానంగా రాష్ట్రాన్ని కూల్చేశాడు. అక్రమ కేసులు పెట్టి రాజకీయాల్ని కలుషితం చేశాడు. కక్ష సాధింపుతో ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే వారిని, మీడియాని అణచివేసేందుకు పోలీసు శాఖను జేబు సంస్థగా మార్చుకున్నాడు. చివరికి అధికార దాహానికి, వంచనకు బాబాయ్ బలయ్యాడు. ఇద్దరు చెల్లెళ్లు రోడ్డెక్కి వైసీపీ పునాదులు రక్తంతో తడిచాయని ఘోషిస్తున్నారు. వైసీపీకి ఓటేయొద్దని చెబుతున్నారు. ఐదు కోట్ల ప్రజానీకం అర్థం చేసుకోమని కోరుతున్నా.

*** శ్రీ మోదీ నాయకత్వంలో దేశం ముందుకు పోతోంది.. ఎన్డీఏ పాలనలో ఏపీని బాగు చేసుకుందాం**


రాష్ట్రంలో ఎవరైనా బాగున్నారా? రైతులు బాగున్నారా? యువతకు ఉద్యోగాలు వచ్చాయా? మహిళలకు రక్షణ ఉందా? ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలకు లాభం జరిగిందా? అంతా నష్టపోయారు. ప్రధాన మంత్రి శ్రీ మోదీ గారికి విన్నవిస్తున్నా. రాష్ట్రం దుష్పరిపాలనతో ఇబ్బంది పడుతోంది. ఆర్థిక అవకతవకలు, అవినీతి రాజ్యమేలుతున్నాయి. కలెక్టరేట్లు, ప్రభుత్వ రైతు బజారు బిల్డింగులు, ప్రభుత్వ కాలేజీలు తాకట్టు పెట్టారు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు సిద్ధమా? ఎన్నికల శంఖారావంతో ప్రజల్లో ఉత్సాహం పెరిగింది. ఎన్డీఏకి దేశంలో 400 ప్లస్ సీట్లు వస్తాయి. రాష్ట్రంలో 25 సీట్లు గెలిపించే బాధ్యత మీదే. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలి. శ్రీ మోదీ గారి నాయకత్వంలో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. ఎన్డీఏ పాలనలో ఆంధ్రప్రదేశ్ ని బాగు చేసుకుందాం” అన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 18 మార్చి 2024


## వైసీపీ మంత్రులంతా అవినీతిలో పోటీ పడుతున్నారు



* అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన వైసీపీని పెకిలించాలి
* జగన్ పార్టీ, కాంగ్రెస్... రెండూ ఒక్కటే
* ప్రభుత్వ వ్యతిరేక ఓటును దారి మళ్లించడానికే నాటకాలు
* వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆగిపోయింది
* దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారు రావాలి
* తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెడతాం
* ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
* బొప్పూడి ప్రజా గళం సభలో ప్రసంగించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ

శతఘ్ని న్యూస్: 'రాష్ట్రంలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదు... రెండూ ఒకటే. ఒకే కుటుంబం నుంచి వచ్చిన ఇద్దరూ ఈ రెండు పార్టీలకు సారథ్యం వహిస్తున్నారు. మేం వేర్వేరు అంటూ నాటకాలు ఆడుతూ వైసీపీ సర్కారు మీద ఉన్న ప్రజా వ్యతిరేకతను మెల్లగా కాంగ్రెస్ వైపు మళ్లేలా చేయాలన్నదే వీరి ప్లాన్. కచ్చితంగా వైసీపీ పాలనలో జరుగుతున్న అవినీతిలో సగ భాగం కాంగ్రెస్ కు వెళ్తోంద'ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు అన్నారు. వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు చెట్టాపట్టాలేసుకున్నాయి అని చెప్పారు. వైసీపీ పాలనలో మంత్రులంతా అవినీతి చేయడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన ఈ పాలనను కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. జనసేన – బీజేపీ – తెలుగుదేశం ఉమ్మడిగా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించిన 'ప్రజా గళం' బహిరంగ సభలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. రాష్ట్రం చాలా వెనక్కు వెళ్లిపోయింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేశాం. కేంద్రం ఆధ్వర్యంలోని అనేక విద్యా సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. వాటికి సరైన ప్రాధాన్యం వైసీపీ ఇవ్వలేకపోయింది. వాటికి పూర్తిస్థాయి వసతులు కల్పించడంలో వెనుకబడింది. ఎన్ఐటీ, ఐఐటీ, ఐసర్, ఎయిమ్స్, గిరిజన యూనివర్శిటీ, ఫ్యాషన్ టెక్నాలజీ యూనివర్శిటీ వంటి వాటిని ఆంధ్రప్రదేశ్ కు అందించిన ఘనత కచ్చితంగా కేంద్రానికే దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం మేం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం.

*** వికసిత భారత్.. వికసిత ఆంధ్రా ఎన్టీయే లక్ష్యం**



వికసిత్ భారత్ అనేది ఎన్టీయే లక్ష్యం. ఈ లక్ష్యంలో వికసిత ఆంధ్రప్రదేశ్ కు చోటు ఉంది. ఆంధ్రప్రదేశ్ లో కూడా డబుల్ ఇంజిన్ సర్కారు అవసరం. ఎన్డీయే కూటమి దేశానికి ఎంత అవసరమో, రాష్ట్రానికి అంతే అవసరం. కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దశలో ప్రయాణం చేయాలని ఆకాంక్షిస్తున్నాను. సభకు వచ్చిన ప్రజల ఉత్సాహం చూస్తుంటే వైసీపీ పాలన పట్ల ఎంత ఆవేదనగా ఉన్నారో అర్థం అవుతుంది. కచ్చితంగా ఎన్టీయే ప్రభుత్వంలో దేశం, రాష్ట్రం.. అభివృద్ధి దిశలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖిస్తాయి.

*** తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా పాలన చేశాం**

కాంగ్రెస్ పాలనలో తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతిసారి భంగం కలిగిస్తే, ఎన్టీయే పాలనలో తెలుగు వారికి తగిన ప్రాధాన్యం ఇచ్చాం. సినిమాల్లో రాముడు, కృష్ణుడి పాత్రల్లో ఎన్టీఆర్ లాంటి మహామనిషి ఒదిగిపోయిన తీరు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలుసు. అలాంటి వ్యక్తి శతాబ్ది ఉత్సవాలను కేంద్రం తగిన విధంగా గుర్తించి, వెండి నాణెం విడుదల చేసింది. తెలుగు వారి ముద్దుబిడ్డ అయిన మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు గారికి ఎన్టీయే భారతరత్న పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది. పార్టీలకు అతీతంగా మేం భారతదేశ ముద్దుబిడ్డలకు తగిన గౌరవం ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం మీద దెబ్బ కొడితే, మేం వారి ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత తీసుకున్నాం.

*** రాష్ట్ర ప్రజలు రెండు సంకల్పాలు తీసుకున్నట్లు కనిపిస్తోంది**

ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఈ ఎన్నికలకు రాష్ట్ర ప్రజలు రెండు సంకల్పాలు బలంగా తీసుకున్నట్లు కనిపిస్తోంది. దేశంలో మూడోసారి ముచ్చటగా ఎన్టీయేకు అండగా నిలవాలని, అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడి ప్రభుత్వం మార్పునకు వారు సంకల్పం తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, పేదరికం నిర్మూనల కోసం ఈ రెండు సంక్పలాలను తీసుకొని ప్రజలు వారి బతుకులను బాగు చేసుకోవాలి. అవినీతిలో పీకల్లోతు కూరుకుపోయిన వైసీపీ పాలనను పూర్తిగా ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది. రాష్ట్ర పురోభివృద్ధి, భవిష్యత్తు కోసం ప్రజలంతా ఆలోచించి ఓటు వేస్తారని భావిస్తున్నాను.

*** ఇండియా కూటమిది యూజ్ అండ్ త్రో విధానం**

ఎన్టీయే కూటమి సుస్థిర పాలన కోసం అందరినీ కలుపుకుపోయే విధానాన్ని అవలంబిస్తుంది. దేశం కోసం ఆలోచిస్తుంది. ఇండియా కూటమిలోని వారిది ఎవరిని ఎలా ఉపయోగించుకోవాలి... తర్వాత వారిని ఎలా విసిరి వేయాలనే విధానం మాత్రమే. కేవలం యూజ్ అండ్ త్రో విధానంతోనే ఇండియా కూటమి పార్టీలన్నీ పని చేస్తున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీల్లోని ఒక్కో నాయకుడిది ఒక్కో మాట. వారి విధానాలేమిటో తెలీదు. కేవలం అధికారం కోసం పాకులాడటం తప్పితే ప్రజలకు ఏం చేస్తామనే దానిపై వారికి స్పష్టత లేదు. అలాంటి వారు దేశాన్ని ఎలా ప్రేమిస్తారు.. ప్రజలకు ఏం చేస్తారు. ఎన్టీయే పదేళ్ల పాలనలో 30 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం అని గర్వంగా చెబుతున్నాం. ఎన్నో పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నాం. వారి క్షేమం కోసం నిరంతరం ఆలోచన చేస్తున్నాం. ఎన్టీయే కూటమిలోనే ఉన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు, కూటమిలోకి కొత్తగా వచ్చిన తెలుగుదేశం నాయకుడు శ్రీ చంద్రబాబు గారు... ఇద్దరూ రాష్ట్రం, దేశం కోసం ఆలోచించే నాయకులు. ప్రజల కోసం పోరాటాలు చేయగల సమర్థులు కూటమిలో ఉండటం ఎన్టీయే బలం.

*** వచ్చే అయిదు సంవత్సరాలూ కీలకం**

అభివృద్ధి ఆగిపోయిన ఆంధ్ర ప్రదేశ్ కు వచ్చే అయిదు సంవత్సరాలూ చాలా కీలకం. కేంద్రం సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నాం. వచ్చే అయిదేళ్లలో అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లేలా మేం ప్రణాళికతో ముందుకు వెళ్తాం. పారిశ్రామిక అభివృద్ధి, పోర్టులు, బ్లూ ఎకానమీ తదితర అంశాల్లో ఆంధ్రప్రదేశ్ కు కొత్త అవకాశాలు సృష్టించి ముందుకు తీసుకెళ్లేలా చూస్తాం. సభలో ప్రతి ఒక్కరూ వేసిన సెల్ ఫోన్ టార్చ్... ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు నింపేందుకు సంకేతంగా భావిస్తున్నాను" అన్నారు.

*** శ్రీ పవన్ కళ్యాణ్, శ్రీ చంద్రబాబుతో ప్రత్యేక సంభాషణ**

ప్రజా గళం సభ ముగిసిన అనంతరం ప్రధాని శ్రీ మోదీ గారు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడు గారితో ప్రత్యేకంగా సంభాషించారు. ప్రజలు ఎన్డీయే కూటమి పట్ల ఉత్సాహాన్ని చూపించడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల పరిస్థితులు, రాష్ట్ర పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.




## జనసేన-తెలుగుదేశం నెల్లూరు సిటీ ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: నెల్లూరు, పి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం, నెల్లూరు నందు జనసేన నెల్లూరు సిటీ నిర్దేశకులు అజయ్ ఆద్వర్యంలో మాజీ మంత్రి జనసేన-తెలుగుదేశం-బిజెపి ఉమ్మడి సిటీ అభ్యర్థి పొంగూరి నారాయణ, రాజ్యసభ సభ్యులు, ఎంపీ అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, వారి సతీమణి కోవూరు ఎమ్మెల్యే అభ్యర్ది ప్రశాంతికి మద్దతు తెలుపుతూ సిటీ ఆత్మీయ సమావేశము నిర్వహించడం జరిగింది. నెల్లూరు సిటీలో జనసేన పార్టీ మనది అంటూ కష్టపడిన జనసేన నాయకులకి, వీర మహిళలకు, జనసైనికులకు నెల్లూరు సిటీ తరపున పోటీ చేసే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులని పరిచయం చేస్తూ వాళ్ళ గెలుపుకు మనం ఏవిధంగా కృషి చేయాలని ఉద్దేశంతో మన వేములపాటి అజయ్ ఈరోజు సభను నిర్వహించడం జరిగింది. ఈరోజున నెల్లూరు సిటీలో జనసేన పార్టీ మనది అంటూ కష్టపడిన జనసేన నాయకులకి, వీర మహిళలకు, జనసైనికులకు సిటీ తరపున పోటీ చేసే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులని పరిచయం చేస్తూ వాళ్ళ గెలుపుకు మనం ఏవిధంగా కృషి చేయాలని ఉద్దేశంతో వేములపాటి అజయ్ ఈ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 18 మార్చి 2024





## జనగళం సభకు భారీ జన సందోహంతో డి.యం.ఆర్

శతఘ్ని న్యూస్: అమలాపురం, ఎన్డీఏ కూటమి నేతృత్వంలో జనగళం పేరుతో చిలకలూరిపేటలో ఆదివారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభకు అమలాపురం జనసేన పార్టీ నాయకులు డి.యం.ఆర్.శేఖర్ ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలివెళ్లారు. అమలాపురం పట్టణంలో కార్లతో ర్యాలీ నిర్వహించి సభకు బయలుదేరారు. ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ఒకే వేదికపై నుండి ప్రసంగించారు. ఈ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అధినాయకత్వం సూచనలతో ముందుకు సాగుతామని ఈ ఎన్డీయే కూటమి విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని డి.యం.ఆర్.శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.యం.ఆర్.శేఖర్, కంచిపల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, సలాది వెంకట రమణ, లింగోలు పండు, పడాల నానాజీ, ఆర్.డి.యస్.ప్రసాద్, పరమట చిట్టిబాబు, డి.యస్. యన్.కుమార్, పాలూరి నారాయణ స్వామి, పోలిశెట్టి కన్నా, గంగబత్తుల కిషోర్, నల్లా వెంకటేశ్వర రావు, అల్లాడ రవి, సత్తి చిన్న, కంకిపాటి గోపి, నిమ్మకాయల రాజేష్, కరిముల్ల బాబా, షఫీ ఉల్లా, నల్లా మూర్తి, నిమ్మకాయల సాయి, బోణం రాంబాబు మరియు జసైనికులు, నాయకులు పాల్గొన్నారు.



## జనసైనికులకు, నాయకులకు, వీరమహిళలకి అండగా ఉంటా: శ్రీమతి వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సీటు వచ్చినా రాకపోయినా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే ఉంటానని, ప్రజల కోసం అనునిత్యం పోరాడుతానని, నా జనసైనికులకు, నాయకులకు, వీరమహిళలకి అండగా ఉంటానని, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు తర్వాత నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలతో అధినేత సందేశాన్ని మీకు తెలిపి, తదుపరి కార్యాచరణ తెలియజేస్తానని ఆందోళన చెందద్దు, సంయమనం పాటించండని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వినుత కోటా అన్నారు. అనంతరం కోటా చంద్రబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే సీటు వచ్చినందుకు సుధీర్ రెడ్డి పొత్తు ధర్మం పాటించి, తప్పులు జరుగకుండా చూసుకోండి, మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టి మా పైన నెపం వెయ్యాలని చూస్తే మీరే నష్ట పోతారని అన్నారు.




## నాయకులతో పాటు ప్రజలకి కూడా బాధ్యత ఉండాలి



శతఘ్ని న్యూస్: మన్యం పార్వతీపురం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామంలో ఉన్నటువంటి వీధి కాలువలను స్వచ్ఛంధంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి పరిశుభ్రం చేసుకోవడం జరుగింది. గ్రామ అభివృద్ధి జరగాలి అన్నా, గ్రామం బాగుండాలి అన్నా, గ్రామం పరిశుభ్రంగా ఉండాలి అన్నా నాయకులతో పాటు ప్రజలకి కూడా బాధ్యత ఉండాలి అనేదే బొడ్లపాడు ప్రజలు ఆలోచన విధానం.

## నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం, శిల్ప అవెన్యూ దగ్గర ప్రశాంత్ నాయుడు, మహేంద్ర ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన రీలిష్ & చేరిష్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లిలోని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కో–ఆర్డినేటర్ కొల్లా శంకర్, మాదాసు అశోక్, వేణుగోపాల్, పులగం సుబ్బు, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గాదె శ్రీనివాస్, కౌశిక్, పెద్దిరెడ్డి భరత్ వర్మ, సాయి వర్మ, నాగేంద్ర, కుమార్ చైతన్య, మాధవ నాయుడు, జయంత్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నరసాపురం , వైసీపీ ప్రభుత్వ తీరుపై విరక్తి చెంది, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం కొత్త నవరసపురం గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు ఈదా జయరాజు, ఈదా బెన్సన్, ఈదా రామోజీరావు, పోతుల ప్రసాద్ బాబు, ఈదా కళ్యాణ్ బాబు, జవదాల మోహన్, ఈదా మోహన్ రావు, జిల్లెళ్ళ చిట్టిబాబు, జిల్లెళ్ళ చినబాబు, ఈదా ప్రసాద్(పుల్లయ్య), నల్లి కమలాకర్, నల్లి వెంకటేష్, జిల్లెళ్ళ సామెల్ రాజు, దీపాటి సుమంత్, ఈదా విజయానంద్, ఈదా సునీల్, పోతుల కుషల్, ముదుండి శ్రీకర్, ఈదా సురేష్, ఈదా విక్కి, ఈదా అజయ్ బాబు, ఈదా దిలీప్, ఈదా రంజిత్, పోతుల నిఖిల్, ఈదా జాయల్ ప్రిన్స్, మేడిది ప్రదీప్, ఈదా సుదర్శన్, ఈదా సన్ని, చిందాడి సందీప్, జవదాల విజయ్ శేఖర్, ముదుండి శ్రీశాంత్, కత్తిమండ ప్రవీణ్, బోడిగడ్డ అశోక్, ఈదా యోహాన్, ఈదా జోన్స్, ఈదా జయకుమార్, నల్లి సుజిత్, మరియు దాదాపుగా 100 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందరినీ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్, నిప్పులేటి తారకరామారావు, అడ్డాల సత్యనారాయణ, అందే దొరబాబు, తోట శ్రీధర్, పసుపులేటి అభి, కుసుమ కిరణ్, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, మీసారపు హనీ మార్క్, కప్పల నిఖిల్, రాజు, ధర్మారావు, నాయుడు, శ్రీను, రామకృష్ణ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్మకి జనసేన సన్మానం



శతఘ్ని న్యూస్: పిఠాపురం, కొణెదల పవన్ కళ్యాణ్ ని 1 లక్ష ఓట్లు మెజారటీతో జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ళ ఉదయ్, జనసేన నాయకులు, బి.జె.పి నాయకులు టీడిపి మాజీ ఎమ్.ఎల్.ఏ వర్మ కలసి మేము గెలిపించి పవన్ కళ్యాణ్ కి పట్టంకడతామని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్మకి జనసేన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమఒలో జనసేన గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, జనసేన నాయకులు పి.ఎస్.ఎన్ మూర్తి మరియు కార్యకర్తలు నాయకులు టైల్స్ బాబీ, కర్రి కాశీ, పెంకే జగదీష్, నామ శ్రీకాంత్, అడబాల వీర్రాజు, ముప్పన రత్నం, రాము, ప్రసాద్, శివ, ఎల్లపు నాగేశ్వరావు, జనసేన నాయలుకు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 18 మార్చి 2024







## ముద్రగడపై ధ్వజమెత్తిన కిరణ్ రాయల్

శతఘ్ని న్యూస్: తిరుపతి, కేవలం తాయిలాలకు ఆశపడి ఏపీలో కాపునేత తానేనని ప్రగల్భాలు పలికే ముద్రగడ పద్మనాభం వైకాపా పార్టీకి కాపు కాసేందుకు కాపలాగా మారాడని, వైసీపీ వేసే బిస్కెట్లకు ఆశపడి నిజమైన కాపులకు వెన్నుపోటు పొడిచి ఘనకీర్తి గడించిన ముద్రగడ మరోసారి తమ జనసేనానిపై విమర్శలు చేస్తే, తమ జనసైనికులు పిచ్చికుక్కను కొట్టినట్టు కొడతారని, జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా ముందు జనసేన పార్టీ నేతలు నగర అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, హరి ప్రసాద్, రమేష్ నాయుడు, ఆది, వంశీ, రాజు, లోహిత్ లతో కలిసి కిరణ్ మాట్లాడుతూ.. కాపు రిజర్వేషన్ కోసం పోరాడే దమ్ము ముద్రగడకు లేదన్నారు. వైకాపా ఏ హామీ ఇస్తే ఆ పార్టీలో చేరారో బహిరంగంగా నిజాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాపు నిధులు ఏమయ్యాయని సీఎం జగన్ ను ముద్రగడ ప్రశ్నించగలడా అని డిమాండ్ చేశారు. మా పవన్ వెంట ఏపీ జనం ఉన్నారని కొనియాడారు. ముద్రగడకు సొంత పార్టీ పెట్టే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. ముద్రగడ వెనక కాపులు లేరని, కేవలం నెల జీతం కోసం ముద్రగడ ఫ్యాన్ పార్టీకి పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. మరోసారి తమ జనసేనానిని దూషిస్తే జనసైనికులు ఊరుకోరని హెచ్చరించారు.

## మీకెందుకు ఓటెయ్యాలి? అనంత వెంకట్రామిరెడ్డిని ప్రశ్నించిన కుంటిమద్ది



శతఘ్ని న్యూస్: అనంతపురం, అనంత వెంకట్రామిరెడ్డి మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం మరొకమారు అనంతపురం నియోజకవర్గం ప్రజలు మీకెందుకు ఓటెయ్యాలి? 2019 వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో మీ వైసిపి ప్రభుత్వం, మీరు పూర్తిగా విఫలమయ్యారు. మీకు చిత్తశుద్ధి ఉంటే అనంతపురం నియోజకవర్గం అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయండి, ఎన్ని నిధులు తెచ్చారు? ఎంత ఖర్చు పెట్టారు? ఏమి అభివృద్ధి చేశారు? అని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. అనంత వెంకట్రామిరెడ్డి 2019 ఎన్నికల ముందు అంత అర్బన్ నియోజకవర్గం ప్రజలకు మీరు ఇచ్చిన ప్రధాన ఎన్నికల హామీలు డంపింగ్ యార్డ్ తరలిస్తామన్నారు? తరలించారా? డంపింగ్ యార్డ్ లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని సాక్షాత్తు మీ కౌన్సిల్ మీటింగ్ లో మీ కౌన్సిలర్లు మాట్లాడిన అవినీతి ఆరోపణలు అన్ని అబద్ధమని నిరూపించి మీ స్వచ్ఛశీలతను నిరూపించుకోగలరా? అండర్ డ్రైనేజీ సిస్టం పూర్తి చేస్తామన్నారు? చేశారా? అనంతపురం పట్టణ ప్రజలకు జగనన్న కాలనీలో ఎన్ని గృహాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించారు? పరసన్నయ్యపల్లి దగ్గర ఉన్నటువంటి టిడ్కో గృహాలు పూర్తి చేసి నగరానికి చెందిన లబ్ధిదారులకు ఎందుకు ఈ 5 సంవత్సరాల కాలంలో అందించలేకపోయారు? అనంత వెంకట్రామిరెడ్డి కేంద్ర ప్రభుత్వం నిధులతో క్లాక్ టవర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని దాదాపు 320 కోట్లతో నిర్మించడం జరిగింది. మీ ఒత్తిడి వలన అలైన్మెంట్ మార్చి నగరంలో వంకరటిక్కర రోడ్డు వేసింది వాస్తవం కాదా? క్లాక్ టవర్ దగ్గర కనీసం 10 షాపులకు కాంపన్సేషన్ చెల్లించి సర్వీసు రోడ్డు వెయ్యలేని నీచ స్థితిలో మీ ప్రభుత్వం, మీ పాలన సాగింది వాస్తవం కాదా? గుంతలమయంతో ఉన్న సర్వీస్ రోడ్లో నగర ప్రజలు ప్రతిరోజు ప్రయాణిస్తూ నరకయాతన అనుభవిస్తూ యాక్సిడెంట్స్ కి గురవుతూ ఆసుపత్రుల పాలు కావడం వాస్తవం కాదా? పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా తయారయింది, రాజీవ్ జోష్ కాలనీ, మరువకమ్మ లాంటి అనేక కాలనీలలో పారిశుద్ధ్య సమస్యతో నగర ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నది వాస్తవం కాదా? నగర ప్రజలకు కనీసం అవసరమైన తాగునీటిని కూడా సక్రమంగా అందించలేకపోవడం వలన నగర ప్రజలు దాహం తీరక నానా ఇబ్బందులు పడుతున్నారు, మినరల్ వాటర్ పేరుతో పది రూపాయలు ప్రతి బిందెకు వసూలు చేస్తూ నగరజ నగర ప్రజల సొమ్మును దోచుకుంటున్నది వాస్తవం కాదా? మీరు 2019 ఎన్నికల్లో గెలిచిన నాటినుండి నేటి వరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైనారని అనంతపురం నియోజకవర్గ ప్రజలకు పూర్తిగా అర్థమయింది, జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం నియోజకవర్గ ప్రజలు మీకు తగిన గుణపాఠం నేర్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అన్నారు.

## మదనపల్లి జనసేన నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన షాజహాన్ బాషా



శతఘ్ని న్యూస్: మదనపల్లి, జనసేన పార్టీ నా సేన కోసం నావంతు కార్యవర్గ సభ్యులు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, దారం హరిప్రసాద్ నివాసానికి వెళ్లి తెలుగుదేశం-జనసేన-భాజపా మదనపల్లి అభ్యర్థి మాజీ శాసనసభ్యులు షాజహాన్ బాషా మరియు తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లి నడిబొడ్డులో ఉన్న ఎవి నాయుడు కాలనిలోని రోడ్లు, మురికి కాలువలు లేక రోడ్లపై నిల్వ ఉన్న మురుగు నీరు గురించి మాట్లాడారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే మీ సమస్య పరిష్కారం చేసే భాద్యత తనదని ఈ సందర్భంగా మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుతో పాటు మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, కుప్పాల శంకర, అశ్వత్, ధరణి, సోను, సుప్రీం హర్ష, గణేష్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ పద్మనాభంకు వచ్చిన సన్యాసి నాయుడు బహిరంగ లేఖ



శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట, 2004 నుండి నిద్రలో ఉన్న ముద్రగడ ఉప్మా కోసం చేసే డ్రామా దీక్షకు ప్రముఖ సంఘ సేవకులు పవన్ కళ్యాణ్ మద్దతు ఇవ్వలేదని నిద్ర మత్తులో ఉన్న పద్మనాభం పేర్కొనడం సిగ్గుచేటని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షులు విమర్శించారు. దేశంలో ఎన్టీఆర్, జయలలిత, ఎమ్.జి.ఆర్, చిరంజీవి, పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో కీలకపాత్ర పోషించారు అన్న విషయం తెలియని ముద్రగడ అజ్ఞానానికి నిదర్శనమని సన్యాసి నాయుడు పేర్కొన్నారు. సినిమా రంగం, రాజకీయ రంగాల్లో పవన్ కళ్యాణ్ నిజమైన హీరో అని, ముద్రగడ పద్మనాభం బానిస నుండి కట్టు బానిస గా మారడం ను కూడా హీరోగా పోల్చు కోవడం సిగ్గుచేటన్నారు. గత 40 సంవత్సరాల నుండి దొంగల ముఠాలో ఉన్న నీకు పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి ఉన్నదా అని సన్యాసి నాయుడు ప్రశ్నించారు. 30 ఏళ్లు జగన్ సిఎం అని చెప్పే నీకు, 80 అసెంబ్లీ స్థానాలు పవన్ తీసుకోవాలని జగన్ డైరక్షన్ లో యాక్షన్ చేయడానికి ముద్రగడకు సిగ్గులేదు అని నిరూపించుకున్నారని కాపు ఉద్యమ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవితం అంతా ఉప్మా కోసం ఉద్యమాలు పేరుతో డ్రామా చేసే వ్యక్తి ముద్రగడ ఒక్కడే అని సన్యాసి నాయుడు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ కన్నా వైయస్ రాజశేఖరరెడ్డి గొప్పవాడు అని చెప్పడం ద్వారా ముసుగుదొంగ ముద్రగడ అని రుజువు అయ్యిందని ఆయన అన్నారు. దేశంలో అత్యంత అవినీతి పరుడు వైయస్ రాజశేఖరరెడ్డిని దేవుడుగా పేర్కొనడం వల్ల వైయస్ జగన్ కు నీకు ఉన్న అక్రమ సంబంధం బట్టబయలు అయ్యిందని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో చీడపురుగు ముద్రగడ అని పేర్కొన్నారు.

## ఘనంగా శివకుమార్ జన్మదిన వేడుకలు




శతఘ్ని న్యూస్: హిందూపురం రూరల్ మండలం ఐ-టీడీపీ అధ్యక్షులు శివకుమార్ కు జనసేన పార్టీ తరుపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అందులో భాగంగా గోళ్లాపురంలో జనసైనికులు, టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా బూత్ కన్వీనర్ బైరప్ప, నారాయణస్వామి, బాబు, అప్సర్, నవీన్, జగదీష్, కలకంధ, రాకేష్, పునీత్ హరీష్ పాల్గొనడం జరిగింది.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 18 మార్చి 2024




## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో బత్తుల ఆత్మీయ కలయిక



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, పుణ్యక్షేత్రం గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులను జనసేన-బిజెపి-టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు ధర్మం పాటిస్తూ తెలుగుదేశం-జనసేన గ్రామ నాయకులకు జరిగే ఎలక్షన్ గురించి పలు సూచనలు చేయడం జరిగింది.

రాజానగరం మండలం, పాలచర్ల గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గంగిశెట్టి చంటిబాబు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు దర్మం పాటిస్తూ తెలుగుదేశం-జనసేన గ్రామ నాయకులకు జరిగే ఎలక్షన్ గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన-బిజెపి-టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ.

రాజానగరం మండలం, పాత వెలుగుబంధ గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు డాక్టర్ బాబు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు దర్మం పాటిస్తూ తెలుగుదేశం -జనసేన గ్రామ నాయకులకు జరిగే ఎలక్షన్ గురించి పలు సూచనలు &సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన-బిజెపి-టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ.

రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గంగి బ్రహ్మరాజు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు దర్మం పాటిస్తూ తెలుగుదేశం-జనసేన గ్రామ నాయకులకు జరిగే ఎలక్షన్ గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన-బిజెపి-టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ.

రాజానగరం మండలం, పాత తుంగపాడు గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బచ్చు ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు దర్మం పాటిస్తూ తెలుగుదేశం -జనసేన గ్రామ నాయకులకు జరిగే ఎలక్షన్ గురించి పలు సూచనలు &సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన-బిజెపి-టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ.

రాజానగరం నియోజకవర్గంలో జనసేన-బిజెపి-టిడిపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల గెలుపుని అడ్డుకోవడం ఎవరి తరం కాదు, అందరి నోటా బొడ్డు పిలుపు-బత్తుల గెలుపు అనే నినాదం మారుమోగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



